ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 25-12-2025 | పేజీలు: 16



# అభివృద్ధి పథం లో దూసుకుపోతున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్...

- పెరిగిన రియల్ ఎస్టేట్ , బహుళ అంతస్తుల కట్టడాలు
- వేల సంఖ్యలో వలస వస్తున్న కూలీలు, వ్యాపారులు
- పెరుగుతున్న కార్పొరేట్ ఆసుపత్రులు
- అక్రమకట్టడాలకు అనుమతి ఇచ్చేది లేదు ...నోటీసులు ఇస్తున్నాము
- నీటి సరఫరా సక్రమంగానే కొనసాగుతున్నది
- పశువులు, కుక్కల సంచారం పై ఏది జరిగినా బాధ్యత వాటి యజమానులదే లి కే .సంపత్ కుమార్ ,కమీషనర్ , మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ తో "ప్రజాజ్యోతి " ముచ్చట్లు.

# స్వతంత్రుల దారెటు



- కేంద్ర నిధులు వస్తాయని బీజేపీని ఆశ్రయించాలా?
- తేల్చుకోలేకపోతున్న కొత్త సర్పంచ్‌లు

**గ్రామపం చాయతీ ఎన్నికలు హెూరాహెూరీగా ముగిశాయి. ఈ నెల 22న సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు ప్రమాణస్వీ కారం చేశారు. పార్టీల మద్దతుతో గెలిచిన వారు ఆయా పార్టీల ముఖ్య నేతలతో తమ సంబరాలు పంచుకుంటున్నారు. గ్రామంలో తమ పార్టీ జెండా ఎగురవేశామని సగర్వంగా చెప్పుకుంటున్నారు. ఏ పార్టీ మద్దతు లేకుండా వ్యక్తిగత ప్రతిష్టతో గెలిచిన స్వతంత్రులు మాత్రం తర్జనభర్జన పడుతున్నారు.**

బెజ్జూరు:గ్రామపం చాయతీ ఎన్నికలు హెూరాహెూరీగా ముగిశాయి. ఈ నెల 22న సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు ప్రమాణస్వీ కారం చేశారు. పార్టీల మద్దతుతో గెలిచిన వారు ఆయా పార్టీల ముఖ్య నేతలతో తమ సంబరాలు పంచుకుంటున్నారు. గ్రామంలో తమ పార్టీ జెండా ఎగురవేశామని సగర్వంగా చెప్పుకుంటున్నారు. ఏ పార్టీ మద్దతు లేకుండా వ్యక్తిగత ప్రతిష్టతో గెలిచిన స్వతంత్రులు మాత్రం తర్జనభర్జన పడుతున్నారు. పార్టీల్లో చేరాలనే ఆహ్వానాలు అందుతుండడమే ఇందుకు కారణం, కానీ ఏ పార్టీలో చేరాలనేది తేల్చుకోలేకపోతున్నా రు. గ్రామంలో అభివృద్ధి జరగాలన్నా, ముఖ్య నేతల అండ దండలు ఉండాలన్నా పార్టీ కండువా కప్పుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. మరి ఎటువైపు మొగ్గుచూప న్తారో వేచిచూడాలి. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 335గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఇందులో 332పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించారు. రిజర్వేషన్లు అనుకూలించని మరో మూడు పంచాయతీల్లో ఎన్నికలు జరగలేదు. ఇందులో 10మంది సర్పంచ్‌ల ఏకగ్రీవాలను మినహాయిస్తే 322పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలను కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసిన వారు మెజారిటీ స్థానాల్లో గెలుపొందగా, ఆ తర్వాత గట్టి పోటీనిచ్చి కాంగ్రెస్ నిలిచింది. ఇక బీజేపీ అభ్యర్థులు చాలాచోట్ల చతికిలపడ్డారు.

### 58 మంది విజయం..

జిల్లాలో 58మంది సర్పంచ్‌లు స్వతంత్రంగా బకిలోకి దిగి విజయం సాధించారు. వీరిలో చాలా మంది ఎలాంటి రాజకీయ నేపథ్యం కూడా లేదు. కొంతమందికి రాజకీయ అనుభవం ఉన్నప్పటికీ పార్టీల మద్దతు లభించక స్వతంత్రంగా పోటీ చేసి గెలిచారు. సొంత పార్టీ నేతల నుంచి తగిన సహకారం లేకపోవడంతో తమ బలాన్ని నమ్ముకొని బయటపడ్డారు. కష్టాల్లో చేరదీయని సొంత పార్టీల కంటే పరాయి పార్టీలే ముఖ్యమని కొందరు స్వతంత్ర సర్పంచ్‌లు బహిరంగంగా చెబుతున్నారు. కానీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరితే అభివృద్ధి జరుగుతుందని, పనులు చేసుకోవచ్చని కొంతమంది ఆలోచిస్తున్నారు.

# ఇందిరమ్మ ఇంటి స్థలాలకు ముగ్గు పోసి మార్కౌట్ చేసిన హౌసింగ్ ఏఈ షాజీ ఉద్దీన

- పంచాయతీ కార్యదర్శి తో కలిసి పాల్గొన్న సర్పంచ్ శ్రీనివాస్,ఉప సర్పంచ్ నాగేష్
- వాటిని పరిశీలించిన మండల అభివృద్ధి అధికారి పి. సత్యనా రాయణ

5లో



# ఏసుప్రభువు శాంతికి దూత, పరిశుద్ధుడు

**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల్ జిల్లా సిసిసి లోని హెూలీ మినిస్ట్రీస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ మాజీ కౌన్సిలర్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు సుధమల్ల హరికృష్ణ పాల్గొన్నారు. హరికృష్ణ మాట్లాడుతూ, ఏసుప్రభువు శాంతికి దూత, పరిశుద్ధుడు. మన పాపాల కోసం ప్రాణం ఇచ్చి, మనల్ని రక్షించిన ప్రేమమయుడు. ప్రజలు దైవ భక్తితో సేవ చేస్తున్న క్రమంలో యేసువారు ప్రజలను ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు . యేసుక్రిస్తు జన్మించిన ఈ శుభ సందర్భంగా, ఆయన బోధనలను పాటిద్దాం, ప్రేమ, శాంతి, సహనం విలువలతో ముందుకు వెళ్దామన్నారు .ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ ఫిలిప్ , భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# మీడియా స్వేచ్ఛపై దాడి.. గ్రామ కార్యదర్శి బహిరంగ క్షమాపణ చెప్పాలి



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:** మీడియా స్వేచ్ఛను కాలరాసేలా వ్యవహరించిన వాంకిడి గ్రామ పంచాయతీ కార్యదర్శి శివ్‌కుమార్ తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆసిఫాబాద్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై బెదిరింపులకు పాల్పడిన కార్యదర్శి తీరును ఖండిస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట వారు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ, సర్పంచ్ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని కవర్ చేయడానికి వెళ్లిన జర్నలిస్టులపై గ్రామ పంచాయతీ కార్యదర్శి దురుసుగా ప్రవర్తించడమే కాకుండా 'నీ సంగతి చూస్తా' అంటూ బెదిరింపులకు దిగడం తీవ్రంగా ఖండనీయమన్నారు. దళిత సీ చానల్ జర్నలిస్టు శ్రీకాంత్‌తో పాటు జాడి వెంకటేష్, జాడి కిషోర్, వడ్లూరి మురళిలపై ఈ స్థాయి అవమానకరమైన ప్రవర్తన ప్రజాస్వామ్య విలువలకు, మీడియా స్వేచ్ఛకు ఘోరమైన దెబ్బ అని వారు మండిపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి మీడియాను బెదిరించడం అధికార దుర్వినియోగానికి నిదర్శనమని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత గ్రామ కార్యదర్శిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారు స్పష్టం చేశారు. కార్యదర్శి బహిరంగ క్షమాపణ చెప్పి బాధ్యతాయుతంగా వ్యవహరించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మీడియా ప్రతినిధులు హెచ్చరించారు.

# నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఘన క్రిస్మస్ వేడుకలు



**ఆసిఫాబాద్, డిసెంబర్ 25 (ప్రత్యేక ప్రతినిధి):** వాంకిడి మండల కేంద్రంలో ఫాస్టర్ ప్రభాకర్ ఆద్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. నూతన సర్పంచ్ సోను, ఉపసర్పంచ్ దీపక్, జంబూల్ ధరి సర్పంచ్ పవన్, ఉపసర్పంచ్ గుర్నూలే విట్టల్ నేతృత్వంలో ఈ వేడుకల్లో కేక్ కట్ చేయడం, సామూహిక సందడిని సృష్టించడం జరిగింది. వేదికపై పాల్గొన్న నాయకులు భారతదేశంలోని అన్ని మతాల ప్రజలు కలసి జీవిస్తూ, భిన్నత్వంలో ఏకత్వాన్ని చూపిస్తున్నారని తెలిపారు. ప్రజలు పరస్పర సన్మానంతో, శాంతియుతంగా ఒకరితో ఒకరు కలిసి ఉత్సవాలను జరుపుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. క్రిస్మస్ వేడుకలో కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు నారాయణ కూడా పాల్గొన్నారు. వారు భిన్న మతాల పండుగల సందర్భంలో సామూహికంగా ఆనందం పంచుకోవడం, సంఘానికి శాంతి, ఐక్యతను చూపించడం ముఖ్యమని గుర్తుచేశారు.

# బ్రతుకంతాబాల్యమే పుస్తకావిష్కరణ



**ఖానాపూర్ డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా విశ్రాంత ఎంపీడీవో చట్ల గజ్జారాం రచించిన "బ్రతుకంతా బాల్యమే" అనే వచన కావ్యాన్ని గురువారం స్థానిక లయన్స్ క్లబ్ భవనంలో ప్రముఖ కవి డా. అప్పాల చక్రధారి అధ్యక్షతన డాక్టర్ గోపు కిషన్ చేతుల మీదుగా ఆవిష్కరించా రు. ముఖ్యఅతిథిగా డా. దామెర రాములు, విశిష్ట అతిథులుగా డా.కృష్ణంరాజు, డా.మురళీధర్, పత్తి శివప్రసాద్, మునిమడుగుల రాజారావు, కవులు కళాకారులు, బంధుమిత్రులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని ప్రసంగించారు. ప్రముఖ కవి బొందిడి పురుషోత్తమరావు సవివరంగా పుస్తక సమీక్ష నిర్వహించారు. తెరవే అధ్యక్షులు డా.నేరెళ్ల హనుమంతు సభా సమన్వయకర్తగా సభను విజయవంతంగా నడిపించారు. ఈ పుస్తకం మనిషి జీవితంలోని ప్రతి కోణాన్ని స్పృశిస్తుందని, ఆదర్శవంతమైన జీవనం గడపడానికి దోహదపడుతుందని, సరళమైన సంస్కారవంతమైన భాషలో కవి చట్ల గజ్జారాం కవిత్వీకరించడం ప్రశంసనీయమని, ఇది ప్రచురితమైన అతని మూడవ కావ్యమని, ఇదివరకు "కౌమారామృత శతకం" కిశోర గాంధీయం" అనే ప్రజా ఉపయోగకరమైన కావ్యాల్ని అందించినారనిఅన్నారు ఇంకా ఎన్నో రచనలు చేయాలని డా. అప్పాల చక్రధారితోపాటు అనేకమంది కవులు కళాకారులు, వక్తలు గజ్జరామ్ ను కొనియాడారు.

# పిఆర్టియు అధ్యక్షులు దురిశెట్టి శ్రీ నివాస్ ను సన్మానించిన విశ్వబ్రాహ్మణ సంఘం



**ఖానాపూర్ డిసెంబర్ 25( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ మండలం పి ఆర్ టి యు అధ్యక్షులుగా ఎంపికైన విశ్వబ్రాహ్మణ, స్వర్ణకార సంఘ సామాజిక వర్గానికి చెందిన దురిశెట్టి శ్రీనివాస్ తో పాటు జిల్లా పిఆర్టియు నాయకులు బెజ్జంకి మురళిని అదే సామాజిక వర్గానికి చెందిన సంఘ సభ్యులు స్థానిక పోతులూరి శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నాయకులు కడార్ల గంగ నరసయ్య వెంకటాద్రి,జగన్ తుమ్మనపల్లి లక్ష్మణ్ వెంకటేష్ నరేష్ ప్రణయ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు



# బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి 101వ జయంతి

**ఖానాపూర్ డిసెంబర్25 (ప్రజా జ్యోతి )** భారత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారి వాజ్పేయి101వ జయంతి సందర్భంగా, భారతీయ జనతా పార్టీ మండల పట్టన అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ కీర్తి మనోజ్ సీనియర్ నాయకులు బెజ్జరపు రాజేశ్వర్ ఆద్వర్యంలో ద్వజారోహణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు...అనతరం ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వాజ్పేయి గారు చేసిన సేవలను కొనియాడారు . కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్ అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేంధర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల రవీందర్ రెడ్డి జిల్లా కార్యదర్శి మదిరే శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేని రమేష్, జెట్టి సురేందర్, ఆసం సాయికృష్ణ, నాయకులు అనిల్ రావు, బత్తుల నారాయణ, రాపెల్లి రవీందర్,ఎనగందుల నారాయణ, దుర్గి అజయ్ గౌడ్,నాయిని సంతోష్ ,సందుపట్ల శ్రవణ్, ఇందర్ సింగ్, కమ్మరి భీమన్న తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమం పట్టణంలోని తెలంగాణ చౌక్ లో జరిగింది

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న నిర్మల్ డీసీసీ అధ్యక్షులు ఎం ఎల్ ఎ బొజ్జు పటేల్



**ఖానాపూర్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంద్రవెల్లి మండలంలో క్రైస్తవ సోదరులు నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. క్రిస్టియన్ పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి. క్రిస్టియన్ సోదరీ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ అందరి కుల,మతాలు, సమానమే నని తమకుల మతాలను ఆదరిస్తూ ఇతరమతాలను గౌరవించాలన్నారు ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ పెద్దలు, క్రిస్టియన్ సంస్థ సభ్యులు చర్చి పాస్టర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## సిరికొండ లో ఘణంగా క్రిస్మస్ వేడుకలు పాల్గొన్న గ్రామ నూతన పంచా యతీ పాలక వర్గం



**సిరికొండ, డిసెంబర్ 25, (ప్రజా జ్యోతి):** క్రిస్మస్ వేడుకలు సిరికొండ మం డలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఏసు ప్రభు వును ఆరాధించే భక్తులు తెల్ల వారు జామునే చెర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక కేక్ కట్ చే సి మిఠాయిలు పంచుకున్నా రు. యెసు క్రీస్తు పుట్టిన రోజు క్రిస్మస్ పర్వదిన శుభ సంద ర్భం గా పాస్టర్ నరేష్ఆహ్వానం మేరకు ప్రార్థన మందిరానికి నూతనంగా గెలుపొందిన సిరి కొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, ఉప సర్పంచ్ తోకల రాజు తో పాటు వార్డు సభ్యులు షేక్ ఇ మామ్, కాస్బే రామారావు, గో ర్బండ్ సందీప్, సిరికొండ మం డల అధ్యక్షులు షేక్ ఇమామ్, మైనార్టీ చైర్మన్ ఎండి రంజాన్, జెల్ల భూమన్న లు పాల్గొని ఏ సుక్రీస్తు పుట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపు కున్నారు. పాస్టర్ వ చ్చిన వారందరికీ ఘనంగా శా లువాలతో సన్మానం చేసి మి ఠాయిలు తినిపించారు. గెలిచి న వారందరికీ శు భాకాంక్షలు తె లిపారు. ఈ కార్యక్రమంలో సిరి కొండ మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షుడు షేక్ ఇమామ్, మైనా ర్టీ చైర్మన్ ఎండి రంజాన్, నూత న సర్పంచ్ బొడ్డు దత్తాత్రి ఉప సర్పంచ్ తోకల రాజు, వార్డు స భ్యులు షేక్ ఇమామ్, కస్బేరా మారావు, గోర్బండ్ సందీప్, జే ల్లా భూమన్న, పాస్టర్ నరేష్, గ్రామస్తులు తదితరులు పా ల్గొన్నారు.

## ఎంపీ ని కలిసి ఆహ్వానించిన జంగుబాయి ఉత్సాహ కమిటీ చైర్మన్ సలాం శ్యాంరావ్



జంగుబాయి ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ చేస్తున్న ఆదిలాబాద్ ఎంపీ గౌరవ శ్రీ గోడం నగేష్ గారు

కుంరం భీం ఆసిపాబాద్ జిల్లా కేరమేరి మండలంలోని కోట పరందోలి గ్రామంలో ఈనెల 30న నిర్వహిస్తున్న జంగుబాయి మాహ పూజ కార్యక్రమం పోస్టర్లు అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ గారు ఆవిష్కరించారు అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గురువారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని కోట పరందోళి గ్రామంలో ఈ నెల 30న జంగుబాయి మహా పుజా కార్యక్రమనికి ఆహ్వానించారు ఆహ్వానించిన వారు జంగుబాయి ఉత్సవ కమిటీ చైర్మన్ సలాం శ్యాంరావ్ గౌరవ అధ్యక్షులు మరప బాజీరావ్ కమిటీ సభ్యులు మండాడి దవలత్రావ్ ,కోడప జాకు, పుర్క బాపురావ్ ఆహ్వానించారు

## చామనపల్లి గ్రామం లోనీ సీతా రామాలయానికి రెండు లక్షల సొంత వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం

**లక్ష్మణ చాంద, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :** మండలం లోని చామనపల్లి గ్రామంలో గల సీతా రామాలయ ఆలయానికి నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ లక్ష్మీ సుదర్శన్ వారి రెండు లక్షల రూపాయల సొంత వ్యయంతో రోడ్డు ప్రక్కన గల ప్రహరీ గోడను నిర్మించినట్లు తెలిపారు. సీతారామాలయ గుడి అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని సర్పంచ్ తెలిపారు ప్రహరీ గోడను సొంత ఖర్చులతో నిర్మించి నందుకు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. దేవుని దీవెన వారిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగా రెడ్డి గ్రామ వీడిసి సభ్యులు తదితరులు ఉన్నారు.



## 3వ రోజుకు చేరిన నిర్మల్ జర్నలిస్ట్ ల రిలే నిరాహార దీక్ష

**నిర్మల్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇల్ల స్థలాలు ఇవ్వాలని, సమస్యలు పరిష్కరించాలని నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడో రోజుకు చేరుకున్నాయి. నిర్మల్ ఆర్టీవో కార్యాలయం ముందు ఈ దీక్షను కొనసాగిస్తున్నారు. దీనిలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పాత్రికేయులు మాట్లాడుతూ మూడు రోజుల నుండి మేము రిలే నిరాహార దీక్ష చేస్తున్నాము కానీ ఇప్పటివరకు ఏ అధికారి నుండి గాని ప్రభుత్వం నుండి గాని ఎటువంటి హామీ మాకు రాలేదు కాబట్టి ఈ యొక్క దీక్షను ఇలాగే కొనసాగిస్తాము. ప్రభుత్వం దిగివచ్చి మా యొక్క సమస్యలు పరిష్కరించినప్పుడు మేము ఈ యొక్క నిరాహార దీక్షను విరమిస్తామని ప్రెస్ క్లబ్ వారు తెలియజేయడం జరిగింది. కాబట్టి ఇకనైనా ప్రభుత్వము మొద్దు నిద్ర వదిలీ జర్నలిస్టుల పరిష్కారం కొరకు తగు



చర్యలు చేపడతారని ఆశిస్తున్నామని తెలిపారు లేని పక్షంలో ఈ యొక్క దీక్షను మునుముందు ఇంకా తీవ్రతరం చేస్థామని దీక్ష వేదికగా హెచ్చరించారు. ఈ దీక్షకు పలు సంఘాలు మద్దతు తెలిపాయి. తెలంగాణ ముస్లిమ్స్ యూనియన్, చలనచిత్ర సంఘం,న్యూ డెమోక్రసీ టీచర్ల సంఘం, తెలంగాణ ఏక్తా సొసైటీ, సామాజికవేత్త డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ రామకృష్ణ ఐఎంఏ,బిజెపి నాయకులు పాల్గొన్నారు



## జాతీయ ప్రధాన కార్యదర్శిని సన్మానించిన బీజేపీ సీనియర్ నాయకులు

**నిర్మల్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ మురళీధర్ రావు పులాజి బాబా దర్శనం కొరకు ఉట్నూరు కు వెళ్తుండగా మార్గమధ్యంలో కొండాపూర్ బైపాస్ వద్ద వారిని బిజెపి సీనియర్ నాయకులు రావుల రామనాథ్ ఘనంగా సన్మానించడం జరిగింది. అక్కడికి చేరుకున్నటువంటి బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ అల్లం భాస్కర్, మరియు పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు కొండాజి శ్రావణ్, విజయ్ గిల్లి కౌన్సిలర్స్ ఏడిపల్లి నరేందర్, పద్మాకర్ పట్టణ కార్యదర్శి కందుల రవి, జింక సూరి, సుంకరి రాజేష్, నరేంద్ర నాగేందర్, అనిల్ కుమార్, సత్యనారాయణ, తదితరులు స్వాగతం పలకడం జరిగింది.

## కేశవపట్నంలో పర్యటించిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు

**నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచులను సన్మానిచ్చిన బోథ్ ఎమ్మెల్యే**

**గ్రామస్తులతో ఎమ్మెల్యే మాట మంతి**



**ఇచ్చొడ డిసెంబర్ 25 (ప్రజాజ్యతి):** మండలంలోని కేశవపట్నం గ్రామంలో ఈరోజు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గా నూతనంగా ఎన్నికైన అల్తాఫ్, ఉప సర్పంచ్ ఫెరోజ్ లను సన్మానించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను ఎప్పుడూ ఎమ్మెల్యే గా పోటీ చేసినా కేశవపట్నం ఓటర్లు పూర్తి సహకారం అందించారని, గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. ఏ సమస్య వచ్చినా మీ బిడ్డగా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు,ఏనుగు కృష్ణారెడ్డి కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు





# అటల్ బిహారీ వాజ్ పేయికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

నిర్మల్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా కేంద్రంలో అటల్ బిహారీ వాజ్ పేయి 101 వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అటల్ జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాజ్ పేయి దేశానికి చేసిన ఎనలేని సేవలను గుర్తు చేసుకున్నారు. భారత ప్రధానిగా ఉన్నప్పుడు విప్లవాత్మక నిర్ణయాలతో దేశ భద్రత, అభివృద్ధి విషయంలో తనదైన ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మెడిసెమ్మ రాజు, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ మండల బీజేపీ నాయకులు రాంశంకర్ రెడ్డి ,సాహెబ్ రావ్, గంగారెడ్డి, పద్మాకర్,గిల్లి విజయ్, నరేంద్ర చారి, పుధరి రంజిత్, భరత్, రాము, నారాయణ, ఈర్ల విజయ్, చెన్న రాజేశ్వర్, ప్రకాష్, ధావుజి నాయక్,రమేష్ తో పాటు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తాన్ని వీడి కమలం లింగాపూర్ తండా సర్పంచ్

**ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమక్షంలో బీజేపీ లో చేరిన లింగాపూర్ తండా సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు**



నిర్మల్, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం లింగాపూర్ తాండ సర్పంచ్ రాథోడ్ ప్రతాప్, ఉప సర్పంచ్ రాథోడ్ వీరేందర్, తో పాటు వార్డు మెంబర్ లు ఆడే అనూష బాయ్, బాబు సింగ్, ఆడే అమిత రమేష్, జాదవ్ రాధిక రవీందర్ లు నేడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామాభివృద్ధికి అన్నివిధాల కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రాంశంకర్ రెడ్డి, నారాయణ, ప్రకాష్, గంగారెడ్డి, సాహెబ్ రావ్, ధావుజి నాయక్, చెన్న రాజేశ్వర్, ఈర్ల విజయ్, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలని పరామర్శించిన బిఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్



ఖానాపూర్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి ) : ఖానాపూర్ పట్టణంలోని వాళ్ళ కుటుంబాల్లో మరణించిన పలు వ్యక్తులను ఖానాపూర్ బి ఆర్ఎస్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ గురువారం పరామర్శించారు శివాజీ నగర్ లోని పిస్పాటి కుటుంబానికి చెందిన విమలమ్మ మరణించిన విషయాన్ని తెలుసుకొని బ్రాహ్మణ ఉత్తములు పిస్పాటి పాపారావు సీనియర్ నాయకులు పిస్పాటి వెంకటప్పయ్య తల్లి మృతి చెందిన సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శించి అదేవిధంగా చెందిన సింగ్ ప్రవీణ్ చిన్నాన్న లక్ష్మీనరసయ్య మృతి చెందిన సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శించి తదుపరి కూరగాయల శంకరయ్య వ్యాపారి సతీమణి మృతిపట్ల ప్రగాఢ సానుభూతి కుటుంబాలకు తెలిపి వారి వారి ఆత్మలకు శాంతి చేకూర్చాలని జాన్సన్ నాయక్ కోరారు ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజ గంగన్న తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జీవితాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

**☐బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి జీవితాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ కోరారు .అటల్ బిహారీ వాజపేయి జయంతి (101 వ జయంతి) సందర్భంగా గురువారం మంచిర్యాల పట్టణం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 8 వ అటల్ బిహారీ వాజపేయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రాంగణంలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ , బీజేపీ నాయకులు, క్రీడాకారులతో కలిసి వాజపేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజపేయి జీవిత చరిత్ర అందరికీ స్ఫూర్తిదాయకమని, దేశ రాజకీయ చరిత్రలో అన్ని రాజకీయ పార్టీల నేతలకు విలువలు నేర్పిన గొప్ప నాయకుడని అన్నారు. వాజపేయి ప్రధాన మంత్రి గా ఉన్న సమయంలో పాకిస్థాన్ తో కార్గిల్ యుద్ధంను సమర్థవంతంగా ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. అటల్ బిహారీ వాజపేయి జీవిత చరిత్రను నేటి యువత తెలుసుకొని వారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పురుషోత్తం జాజు, ఎనగందుల కృష్ణ మూర్తి, దుర్గం అశోక్, జోగుల శ్రీదేవి, బియ్యాల సతీష్ రావు, రంగ శ్రీశైలం, సత్రం రమేష్, ఆకుల అశోక్ వర్ధన్, వైద్య శ్రీధర్, మెరెడికొండ శ్రీనివాస్, బుద్దారపు రాజమౌళి, నాగుల రాజన్న, ముల్కాల్ల తిరుపతి రెడ్డి, రెడ్డిమల్ల అశోక్, కిషోర్, బోయిని దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నిరంతర బొగ్గు సరఫరా సాధ్యమయ్యేలా చూడాలి



మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి): వినియోగదారులకు నిరంతర బొగ్గు సరఫరా సాధ్యమయ్యేలా చూడాలని సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) అండ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న అధికారులకు సూచించారు . కొత్తగూడెం ఏరియా, రుద్రపూర్‌లో గురువారం నూతనంగా ప్రారంభించిన వీకే ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఉపరితల గని పరిధి, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, బొగ్గు స్టాక్ యార్డు తదితర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా 2026 జనవరి మొదటి వారం నుంచి బొగ్గు రవాణా ప్రారంభం కానుందని అధికారుల తెలిపారు. ఈ సందర్శనలో వీకే ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నరసింహారావు పాల్గొన్నారు. గని ప్రాంగణంలో వెంకన్న మొక్కను నాటారు, అనంతరం డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్) కె. వెంకటేశ్వర్లు, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలేం రాజు, కార్పొరేట్ క్వాలిటీ జనరల్ మేనేజర్ రవికుమార్ లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బొగ్గు నాణ్యత, వినియోగదారులకు ఇచ్చిన గ్రేడ్ హామీకి అనుగుణంగా సెలెక్టివ్ మైనింగ్ అమలు, విద్యుత్ మరియు నాన్-పవర్ వినియోగదారులకు నిరంతర బొగ్గు సరఫరా సాధ్యమయ్యేలా మార్కెటబిలిటీ పెంపుదల అంశాలపై విస్తృతంగా చర్చించారు.

# కపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ పరిమాణం నిబంధనలలో మార్పు

కొమురం భీం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి: రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం పత్తి రైతులు తమ పంటను విక్రయించుకునేందుకు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ కొరకు అవకాశం కల్పించడం జరిగిందని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా మార్కెటింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాల ప్రకారం స్లాట్ బుకింగ్ పరిమాణం నిబంధనలలో మార్పు చేయడం జరిగిందని, ఈ నెల 25వ తేదీ అర్ధరాత్రి 12 గంటల నుండి బుక్ చేసిన స్లాట్ లకు, రైతులు బుక్ చేసిన పరిమాణానికి అదనంగా 5 క్వింటాళ్ల వరకు మాత్రమే పత్తిని విక్రయించేందుకు అనుమతి ఉంటుందని, దీనికి మించి పత్తి తీసుకోబడదని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించి స్లాట్ బుకింగ్ సమయంలో పరిమాణాన్ని సరైన విధంగా నమోదు చేసుకోవాలని తెలిపారు

# అభివృద్ధి పథం లో దూసుకుపోతున్న మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్...

**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల మున్సిపాలిటీ నుంచి మున్సిపల్ కార్పొరేషన్ గా మారిన తర్వాత అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. కార్పొరేషన్ పరిధిలో బహుళ అంతస్తుల కట్టడాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగిపోయాయి. పట్టణం నడిబొడ్డున ఆర్టీసి బస్టాండ్ , దీనికి కాసింత దూరం లో రైల్వే స్టేషన్ కూడా ఉండటం తో రవాణ సౌకర్యాలు అందరికి అడుబాతులో, అనుకూలంగా ఉండటం కూడా జెల్ల కేంద్రం శరవేగంగా అభివృద్ధి కావడానికి అనుకూల పరిస్తితులని చెప్పవచ్చు . దాంతో ఇతర ప్రాంతాల నుంచి వలస కూలీలు, ఇతర వ్యాపారస్తులు తమ జీవన ఉపాధి గురించి తరలివస్తున్నారు. ప్రజల కోసం వైద్యం అంటూ ప్రైవేటు ఆసుపత్రిల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపందుకోవడంతో ఎక్కడ పడితే కార్పొరేషన్ పరిదిలో పెద్ద ఎత్తున వెంచర్లు వెలుస్తున్నాయి. పర్మిషన్ లేకున్నా అక్రమ కట్టడాలు కూడా జోరు అందుకున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు కొత్త భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చే విషయంలో కొంతమంది అధికారులు విఫలమవుతూ చూసి చూడనట్లు, తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మంచిర్యాల పట్టణ కేంద్రంలో ఒక భవనం అనుమతుల విషయంలో పెద్ద ఎత్తున ఆరోపణలు రాగా, ఆ భవన యజమానానికి నోటీసులు జారీ చేయగా ఆయన కోర్టు నుంచి స్టేటస్కో తెచ్చుకున్నారని తెలుస్తోంది. ఇలా న్యాయస్థానాల నుంచి కూడా అనుమతుల విషయంలో రియల్ ఎస్టేట్, భవన నిర్మాణ యజమానులు కోర్టు మెట్లు ఎక్కుతుండడంతో అధికారులు కూడా ఏం చేయాలో తెలియని పరిస్థితిలో పడిపోయారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇక కార్పొరేషన్ అభివృద్ధి విషయంలో కూడా చేపట్టిన, చేపట్టబోతున్న అభివృద్ధి పనులు సకాలంలో ముందుకు సాగడం లేదనే మాటలు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ కే సంపత్ కుమార్ తో " ప్రజా జ్యోతి " వివిధ అంశాలపై ప్రశ్నల రూపంలో ముచ్చటించడం జరిగింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ప్రశ్న : నమస్కారం కమిషనర్ సార్, మీకు స్వాగతం.

**కమీషనర్ : థాంక్యూ మీకు కూడా...**

**ప్రశ్న: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ గా ఎలాంటి మార్పులు జరిగాయి...? అక్రమ నిర్మాణాలు పెరిగిపోతున్నాయనే మాటలు వినిపిస్తున్నాయి. అలాంటి వాటికి పర్మిషన్ ఇస్తున్నారా..? ఎంతమందికి నోటీసులు ఇచ్చారు...?**

**కమీషనర్:** ఈ అక్రమ కట్టడాల విషయంల తన దృష్టి కూడా వచ్చింది . పత్రికలలో కూడా వస్తున్నాయి. అక్రమ కట్టడాలు కడుతున్న వారికి నోటీసులు కూడా ఇచ్చాము. ఈ విషయాలపై పై అధికారుల దృష్టికి తీఉకిల్లాము, లేఖలు కూడా రాయడం జరిగింది. స్టేషన్ రోడ్ లో కడుతున్న ఒక భవనం విషయంలో అంత ముందు ఉన్న కమిషనర్ పర్మిషన్ ఇచ్చారు. దానిపై పిర్యాదు వచ్చిన తర్వాత నోటీసులు ఇచ్చాము. భవన యజమాని కోర్టు నుంచి స్టేసస్ కో తెచ్చుకున్నాడు. కన్స్ట్రక్షన్ చేసుకోవచ్చని కోర్టు ఆర్డర్ ఇచ్చింది. ఫైనల్ జడ్జిమెంట్ మాత్రం కోర్టు పరిధిలో ఉన్నది.. అక్రమ నిర్మాణాలను ఉద్దేశించేది లేదు. చట్టపరంగా అలాంటి వాళ్లకు నోటీసులు ఇస్తున్నాము. చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. అక్రమ కట్టడాల నిర్మాణాలకు పర్మిషన్ ఇవ్వడం లేదు, ఇవ్వము కూడా .

**ప్రశ్న:: చాలాచోట్ల వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. అలాగే పశువుల సంచారంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనికి మీ సమాధానం... ?**

కమీషనర్ : అన్నిచోట్ల వీధి దీపాలు సరిగా వెలిగేల అన్ని చర్యలు తీసుకున్నాము. ఎక్కడైనా అలాంటి పరిస్థితి వస్తే తమ దృష్టికి ప్రజలు తీసుకురావచ్చు. ప్రస్తుతం వీధి దీపాల సమస్య లేదు . దాదాపు 1000 దీపాల వరకు అన్నిచోట్ల ముఖ్యమైన అన్ని చోట్ల ఏర్పాటు చేశాము. ఇంకా కూడా వీధి దీపాలు రావాల్సి ఉన్నాయి. వాటిని కూడా త్వరగా ఏర్పాటు చేసి ఈ సమస్యను పూర్తిగా పరిష్కరిస్తాము. ఇక పశువుల సంచారం విషయంలో చాలా వరకు పశువుల సంచారాన్ని తగ్గించాము. ఇప్పుడు ఎక్కువగా పశువులు రోడ్లమీద తిరగడం లేదు. అయితే ఇందులో ముఖ్యమైన సమస్య ఏమిటంటే కుక్కల సంఖ్య పెరిగింది. గుంపులు గుంపులుగా ఎక్కడి నుంచో వస్తున్నాయి. ఇటీవల ఒక జడ్జి మెంట్ కూడా వచ్చింది . ప్రజలు ఎక్కువ మంది ఉండే చోట వాటిని తరలించాలని చెప్పి వచ్చింది. అయితే వీటిని పూర్తిస్థాయిలో తరలించాలంటే హెడ్ ఆఫీస్ నుంచి తమకు ఉత్తర్వులు వస్తే చర్యలు మొత్తం తీసుకుంటాము.

**ప్రశ్న :2025-26 వార్షిక సంవత్సరంలో ఇంటి పన్ను, నీటి పన్ను లక్ష్యాలలో ఎంత మేరకు పురోగతిని సాధించారు..?**

కమీషనర్ : ఈ వార్షిక సంవత్సరం 2025-26 లో ఒక మంచి పరిణామం ఏమంటే ప్రభుత్వం వంద రోజులు కార్యక్రమాలు తీసుకున్నది. ఆ కార్యక్రమాల్లో దాదాపుగా ఈ రెండు విషయాలను ప్రజల వద్దకు వద్దకు చేర్చడం జరిగింది. దాంతో ఇంటి పన్ను నీటి పన్నుల దాదాపుగా వసూలు అయ్యాయి.

**ప్రశ్న : అంబేద్కర్ ఐబి చౌరస్తా నుంచి కేతనపల్లి వరకు కోట్ల నిదులతో చేపట్టిన రోడ్డు వెడల్పు పనులు ఎంతవరకు వచ్చాయి..?**

కమీషనర్ : ఈ అంశాన్ని ఆర్ అండ్ బి అధికారులు చూస్తున్నారు. తాము ఈ విషయంలో చేయవలసిన పైపు లైన్ నిర్మాణం పనులు దాదాపు పూర్తి కావస్తుంది . ఇది పూర్తి అయిన తర్వాత ఆర్ అండ్ బి వారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తారు. పైపులైన్లు నిర్మాణం చేసే పరిధిలో ఎలాంటి నిర్మాణాలు లేవు .కాబట్టి పనులు సాఫీగా కొనసాగుతాయి .

ప్రశ్న : ఈ మధ్య కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు సకాలంలో ఈయక పోవడానికి కారణాలు ఏమిటి.?..

కమీషనర్ : వీరి వేతనాల సమస్య పరిష్కారం అయింది. వారి వారసులకు ఇచ్చే అంశం కూడా పరిశీలనలో ఉన్నది. అది కూడా త్వరగా పరిష్కారం అవుతుంది అని భావిస్తున్నాను. కొంతమంది ఏజెన్సీలు అర్హత లేకున్నా, తప్పుడు సమాచారంతో, కార్మికులను చేర్చుకునే విషయంలో సమాచారం ఇస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాము. అలాగే వంతుల వారిగా అనే విషయంలో కూడా చర్యలు తీసుకుంటాము. లేబర్ రావాలంటే ఒక ప్రొసీజర్ ఉంటుంది.

**ప్రశ్న : పట్టణంలో చాలా చోట్ల చెత్తా ,చెదారం కుప్పలు, కుప్పలుగా దర్శనమిస్తున్నాయి, కారణాలు ఏమి ఉంటాయని భావిస్తున్నారు..?**

కమీషనర్ : : వాస్తవమే. కానీ ప్రతిరోజు తమ సిబ్బంది చెత్తా,చెదారం కుప్పలను తొలగిస్తూ కష్టపడుతున్నారు. తమ దృష్టికి ఏదైనా అలాంటి విషయం వస్తే ఒక రోజులోనే సమస్యను పరిష్కరిస్తున్నాము. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తున్నాము . అయితే ప్రజలు కూడా తమ సిబ్బందికి సహకరించాలి,

## ఆదిలాబాద్ లో ఘనంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రా రంభం



**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 25, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యా లయ ప్రారంభోత్సవం ను ఘ నంగా నిర్వహించారు. ఈ ప్రా రంభోత్సవానికి ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్, ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, మాజీ ఎంపీ సో యం బాపురావు, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు సాజి ద్ ఖాన్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యువజన, రైతు, కార్మి క, ఎన్ ఎస్ యు ఐ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ పార్టీ జెండాను ఎగురవేసి అధ్యక్ష బాధ్యతల ను స్వీకరించారు.

## నేడు కాంగ్రెస్ పార్టీ నూతన స ర్పంచ్, ఉప సర్పంచ్ లకు స న్మానం

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి రాక**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 25, (ప్రజా జ్యోతి):** ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులై న సర్పంచ్ లు, ఉప సర్పంచ్ ను నేడు ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో సత్కరించ నున్నారు. నేడు (డిసెంబర్ 26) మధ్యా హ్నం 12:00 గంటలకు ఆదిలా బాద్ పట్టణంలోని రత్న గార్డెన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడు తుం దని పార్టీ నాయకులు తెలిపా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుదర్శన్ రెడ్డి (రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సల హాదారులు %ు% భోధన్ఎమ్మెల్యే) జూపల్లి కృష్ణా రావు (ఆదిలా బాద్ జిల్లా ఇంచార్జి మంత్రి, తాహెర్ బిన్ హందన్ (ఉర్దూ అకాడమీ చైర్మన్) చిట్ల సత్య నారాయణ టీపీసీసీ ఉపాధ్య క్షులు, ఆర్ జీ పి ఆర్ ఎస్ తె లంగాణ ఇంచార్జి సుభాష్, కాం గ్రెస్ పార్టీ బలోపేతం దిశగా ని ర్వహిస్తున్న ఈ ముఖ్యమైన కా ర్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థ లు , పార్టీ శ్రేణులు అధిక సం ఖ్యలో హాజరై మన సర్పంచు లను అభినందిస్తూ ఈ కార్య క్రమాన్ని విజయవంతం చే యాలని డీసీసీ విజ్ఞప్తి చేసింది

## నేడు బిజెపి నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ లకు సన్మానం

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాక**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల జరిగిన గ్రామపంచా యతీ ఎ న్నికల్లో గెలిచిన నూతన స ర్పంచ్ ఉప సర్పంచ్ లకు బిజె పి ఆధ్వర్యంలో సన్మానం నిర్వ హించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. నేడు 26 న ఉద యం 11 గంటలకు. క్రీటి కేర్ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వస్తు న్నారని తెలిపారు. ఉదయం 12.గంటలకు స్థానిక ఎస్ టి యు భవన్ కి కేంద్ర మంత్రి కిష న్ రెడ్డి నూతనంగా ఎన్నికైన భాజపా సర్పంచ్, ఉపసర్పంచ్ ల సన్మాన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో పాటు ఆదిలాబాద్ లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారం భానికి విచ్చేయడం జరుగు తుందని,మీడియా మిత్రులు అందరూ పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

# మనుస్మృతి దహనం: సమానత్వానికి పిలుపు



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:** వాంకిడి మండలంలోని ఖమన గ్రామంలో బౌద్ధ సమాజ్ అధ్యక్షుల శేఖర్ ఆధ్వర్యంలో మనుస్మృతి దహనం కార్యక్రమం నిర్వహించారు. మహిళా విముక్తి, సామాజిక సమానత్వం, న్యాయం కోసం భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేపట్టిన ఉద్యమాన్ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. 1927 డిసెంబర్ 25న కులవాదం, అసమానతలను ప్రోత్సహించిన మనుస్మృతి గ్రంథాన్ని దహనం చేసి బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజానికి గట్టి సందేశం ఇచ్చారని వారు గుర్తుచేశారు. మనుస్మృతి మహిళలు, బహుజనులను అణచివేసే భావజాలానికి ప్రతీకగా మారిందని బాబాసాహెబ్ తీవ్రంగా విమర్శించారని పేర్కొన్నారు. సమానత్వానికి ప్రతీకగా నిలిచిన జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ వివాహం జరిగిన డిసెంబర్ 25 తేదీనే మనుస్మృతి దహన ఉద్యమానికి అంబేద్కర్ ఎంచుకున్నారని వివరించారు. మనుస్మృతి దహనం అనంతరం కులవ్యవస్థను తిరస్కరించడం, కుల వివక్ష నిర్మూలనకు కృషి చేయడం, ప్రతి మనిషికి సమాన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో బాబాసాహెబ్‌తో పాటు ఆయన

# సంఘటితమే మహాబలము

**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సంఘటితమే మహాబలమని మంచిర్యాల హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి కర్ణ కంటి రవీందర్ తెలిపారు. అదేవిధంగా గోహత్యలను నివారించాలని, మతమార్పిడులను అడ్డు కోవాలని హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు అన్నారు. లోక కల్యాణం ధనుర్మాసం సందర్భంగా మంచిర్యాల జిల్లా హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 25 న ఋష్య ముఖ పర్వతం వరకు పాద యాత్ర, గోమాత తో గిరి ప్రదక్షణ లను జరపడం ఆనవాయితీ . ఇందులో భాగంగా గురువారం మంచిర్యాల జిల్లా హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . కాషాయ జండాలతో , కండువాలతో , మహిళల కోలాటాలతో మంచిర్యాల లోని హమాలివాడ లోని శ్రీ భక్తాంజనేయ దేవస్థానం నుంచి ఋష్య ముఖ పర్వతం బొక్కల గుట్ట వాటాకు దాదాపు 12 కిలోమీటర్ల వరకు పాదయాత్రను నిర్వహించారు . సభ్యులు,ఋషి ముఖ పర్వతం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పాదయాత్ర ప్రజలను ఎంతగానో ఆట్టుకున్నది ,కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం జరిపే విధంగా నేడు ( డిసెంబర్ 25 ) ఋష్య ముఖ పర్వతం వరకు పాద యాత్ర, గోమాత తో గిరి ప్రదక్షణ కార్యక్రమం అందరి సహకారం తో విజయవంతం అయిందని తెలిపారు . ఋష్యముఖ పర్వతం గుట్ట మీద ధనుర్మాసం సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ గిరి ప్రదర్శన కార్యక్రమంను అత్యంత వైభవంగా హిందూ ఉత్సవ సమితి సభ్యులు,ఋషి ముఖ పర్వతం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు . హిందువుల ఐక్యతను చాటడానికి హిందువుల మీద జరుగుతున్న దాడులు వివరిస్తూ గోహత్యలు మతమార్పిడులు జరుగుతున్నాయని ప్రజలకు అప్రమత్తం చేయుటకు సనాతన ధర్మం గొప్పతనాన్ని తెలుపుతూ ప్రతి సంవత్సరం చైతన్యం చేస్తూ మహా పాదయాత్ర చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం



లో ముఖ్య అతిథి గా రఘు అగోరి గురుస్వామి ,హిందూ ఉత్సవ సమితి సభ్యులు, వికాసతరంగిని సభ్యులు, నేచురల్ అనిమల్ కెర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు .కోమటి చెరువు కోలాటం బృందం, రసూర్ పల్లి కోలాటం లకు సహకరించిన పోలీస్ లకు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా కు వారు ధన్యవాదములు తెలిపారు . బొక్కలగుట్ట గ్రామ సర్పంచ్ మాస శ్రీనివాస్ పూర్ణకుంభంతో అతి భారీ సంఖ్యలో గ్రామస్తులతోని కలిసి గణస్వాగతం పలికారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు

**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** క్రిస్మస్ సందర్భంగా గురువారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు . ఆయనతో పాటు ఈ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ కూడా పాల్గొన్నారు . క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హమాలివాడ సిఎస్ఐ వెస్లీ చర్చిలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకలలో పాల్గొని,క్రైస్తవ సోదరులకు సోదరీమణులకు మాజీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, టిబిజికెఎస్ నాయకులు పాల్గొన్నారు

# మహా పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొన్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు



**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ధనుర్మాసాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన మహా పాదయాత్ర కార్యక్రమంలో మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ లు పాల్గొన్నారు . ధనుర్మాసాన్ని పురస్కరించుకొని లోక కళ్యాణార్థం హిందూ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో హమాలివాడ లోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం వద్ద నుంచి బొక్కలగుట్ట గ్రామం వరకు నిర్వహించే 12 కిలోమీటర్ల పాదయాత్ర లో వారు పాల్గొన్నారు .

# ఏసుక్రీస్తు క్రైస్తవ మతానికి కేంద్ర బిందువు

**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ఏసుక్రీస్తు క్రైస్తవ మతానికి కేంద్ర బిందువని ఆయనను దేవుని కుమారుడిగా మానవ రూపంలో అవతరించిన దేవుడిగా క్రైస్తవులు విశ్వసిస్తారని తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐఎన్టీయూసీ కేంద్ర జనరల్ సెక్రటరీ బి జనక ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరీ సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీస్తు బోధనలు అద్భుతాలని ప్రపంచాన్ని ప్రభావితం చేశాయని ఆయన జననం జీవితం సిలువ మరణం , పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి మూలాధారమని అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా గురువారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఐఎన్టీయూసీ యూనియన్ కార్యాలయంలో క్రైస్తవులైన సింగరేణీయులు, ఇతర సింగరేణీయులతో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీకి చెందిన ఇతరులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్టమస్ కేకు కట్ చేసి జనక ప్రసాద్ అందరికి తినిపించారు. ఆయనకు కూడా మిగతా అందరూ క్రిస్టమస్ కేకును తినిపించారు. సింగరేణి లో ఉన్న క్రైస్తవ ఉద్యోగులకు వారికి ప్రతి విషయంలో అండదండలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి యూనియన్ సీనల్ కేంద్ర ఉపాధ్యక్షుడు జట్టు శంకర్రావు, నాయకులు కేంద్ర భీమ్ రావు , గరిగె స్వామి , కలవేణి శ్యామ్ , తిరుపతిరాజు , పి . మల్లా రెడ్డి , జీవన్ జోయల్ , కరుకూరి మనోజ్ ఇతరులు పాల్గొన్నారు .



## గ్రామ సమస్యలు పరిష్కరించడమే నా లక్ష్యం

**సరండి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** కొమరం భీం జిల్లా కేంద్రంలోని వాంకిడి మండల సారండీ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉప సర్పంచ్ గా ఎన్నిక కావడం పట్ల సంతోష వ్యక్తం పరుస్తూ తనను నమ్మి ఓటేసిన గ్రామ ప్రజల పట్ల విశ్వాసంతో విధేయతతో నమ్మకంతో బాధ్యతతో తనకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజల సమస్యలను తురత గతిన తీరుస్తూ ప్రజాసేవే తన లక్ష్యం గ్రామ సమస్యలను తీర్చడమే న బాధ్యతగా భావిస్తూ తీరుస్తానని ఐదు సంవత్సరాలు ప్రజా సేవలో కొనసాగుతానన్నారు

## ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ రద్దు కాలేదు

**తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు**

**బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు లోబడే లహుకుమార్ స్పష్టం**

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:** ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ రద్దు చేశారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇలాంటి తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు, ఖమన్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ లోబడే లహుకుమార్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు చెందిన సుమారు 4,700 మందికి పైచిలుకు సర్పంచులు విజయం సాధించారని, మిగిలిన 7,000కుపైగా గ్రామ పంచాయతీల్లో మెజార్టీగా సుమారు 80 శాతం మంది బీసీలే ఉపసర్పంచులుగా ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కొందరు ఉద్దేశపూర్వకంగా ఉపసర్పంచ్‌ల అధికారాలను తగ్గించారంటూ తప్పుడు లీకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ తొలగించలేదని స్పష్టంగా పేర్కొంటూ, కొత్తగా ఏర్పడిన పంచాయతీలు, మండలాల్లో 15వ ఆర్థిక సంఘం నిధుల నిర్వహణ కోసం ప్రత్యేక అకౌంట్లు ఓపెన్ చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వివరించారు. ఆయా అకౌంట్ల నుంచి పేమెంట్లు పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో, సర్పంచ్, ఎంపీపీ డిజిటల్ సంతకాలతో జరుగుతాయని తెలిపారు. అయితే, కొంతమంది అధికారులు మరియు కొన్ని మీడియా గ్రూపులలో ఉపసర్పంచ్‌లకు చెక్ పవర్ రద్దయిందన్న విధంగా తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆరోపించారు. వాస్తవానికి ఉపసర్పంచ్‌ల అధికారాల్లో ఎలాంటి మార్పు లేదని, ప్రజలను గందరగోళానికి గురి చేయడానికే ఇలాంటి ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.



## కౌటాల మండలకేంద్రంలో హెూలీ స్పిరిట్ ట్రస్ట్ ఇమ్మున్యమేలు ప్రార్థన మందిరం లో క్రిస్మస్ వేడుకలు...

**ఏసుప్రభువు శాంతికి దూత, పరిశుద్ధుడు...**

**చింతలమానేపల్లి 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాకౌటాల మండలం లోని హెూలీస్పిరిట్ ట్రస్ట్ చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కౌటాల సర్పంచ్ నక్క శంకర్,మార్కెట్ చైర్మన్ సుద్దాల దేవయ్య, ఫాస్టర్ సువార్త రాజన్న, కమిటీ సభ్యులు గౌతమ్, ప్రణయ్, ఫాస్టర్ సువార్త రాజన్న మాట్లాడుతూ, ఏసుప్రభువు శాంతికి దూత, పరిశుద్ధుడు. మన పాపాల కోసం ప్రాణం ఇచ్చి, మనల్ని రక్షించిన ప్రేమమయుడు. ప్రజలు దైవ భక్తితో సేవ చేస్తున్న క్రమంలో యేసువారు ప్రజలను ఎల్లవేళలా అండగా ఉంటారన్నారు. యేసుక్రిస్తు జన్మించిన ఈ శుభ సందర్భంగా, ఆయన బోధనలను పాటిద్దాం, ప్రేమ, శాంతి, సహనం విలువలతో ముందుకు వెళ్దామన్నారు. అనంతరం



సర్పంచ్నక్క, శంకర్,, మార్కెటింగ్ చైర్మన్.సుద్దాల దేవయ్య సువార్త రాజన్న సమక్షంలో బీదవారికి నూతన వస్త్రాములు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో చర్చి క్రైస్తవ సోదరి సోదరమనులు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కేరళలోని కొచ్చిన్‌లో కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బోర్డు సమావేశం

**2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటు 7.6 శాతం నుంఛి 7.7 శాతానికి పెంపు**

**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** కేరళలోని కొచ్చిన్‌లో 185వ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ బోర్డు సమావేశంను నిర్వహించారు . ఈ సమావేశానికి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సిఎంపిఎఫ్) చైర్మన్ మరియు బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్ అధ్యక్షత వహించారు .ఈ వివరాలను సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (ఏబికేఎంఎస్ %-%బిఎంఎస్) ట్రస్టీ సభ్యుడు కె లక్ష్మ రెడ్డి తెలిపారు . కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన 185వ సిఎంపిఎఫ్ బోర్డు సమావేశంలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలు మరియు చర్చలు చాల జరిగాయి . ఈ సమావేశంలో బొగ్గు కార్మికులకు సంబంధించిన సిఎంపిఎఫ్ సమస్యలను చర్చించి అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి వడ్డీ రేటును మునుపటి వడ్డీ రేటు 7.6 నుంఛి 7.7 శాతానికి పెంచారు. బిఎంఎస్ సూచన మేరకు, సిఎంపిఎఫ్ యొక్క అన్ని ప్రాంతీయ కార్యాలయాలను పునర్నిర్మించాలని నిర్ణయించారు. మొదటిసారిగా, బిఎంఎస్ కు చెందిన ట్రస్టీ సభ్యుడు ఆశిష్ మూర్తిని పెట్టుబడి ఉపసంఘంలో చేర్చారు. కార్మిక సంస్థల నుంఛి ఇద్దరు ప్రతినిధులు పెట్టుబడి ఉప కమిటీకి ప్రాతినిధ్యం వహిస్తారు. బిఎంఎస్ ట్రస్టీ సభ్యుడు కె లక్ష్మ రెడ్డి మాట్లాడుతూ, బొగ్గు కంపెనీల మాదిరిగానే, వాణిజ్య మైనింగ్, క్యాప్టివ్ మైన్స్, ఎచ్ఓఈ, ఎండిఓ మోడల్ వంటి మైనింగ్ పనులలో పాల్గొన్న ప్రైవేట్ కాంట్రాక్టర్లు వంటి ఇతర ప్రైవేట్ సంస్థల నుంఛి టన్నుకు 20 రూపాయలను సెస్ విధించాలని సూచించారు. ఈ సూచనకు అందరూ సానుకూలంగా స్పందించి త్వరలో తగిన చర్య తీసుకుంటామని హామీ ఇచ్చారు. సిఎంపిఎఫ్ ఆన్‌లైన్ వ్యవస్థను మరింత సరళంగా, సముచితంగా చేయడానికి, అన్ని కాంట్రాక్ట్ కార్మికులను సిఎంపిఎఫ్ సభ్యులుగా చేసే లక్ష్యంతో 15, జనవరి, 2026 కి ముందు సి %-%డాక్ , బొగ్గు నిర్వహణ మరియు సిఎంపిఎఫ్ అధికారుల ఉమ్మడి వర్క్‌షాప్ నిర్వహించాలని



నిర్ణయించారు. ఎస్ఈసిఎల్ కంపెనీలోని బిష్రాంపూర్, భట్గావ్ ప్రాంతాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సిఎంపిఎఫ్ ఖాతాలను జబల్పూర్ నుండి బిలాస్‌పూర్ ప్రాంతీయ కార్యాలయానికి బదిలీ చేయాలని బిఎంఎస్ నాయకులూ ఆ సంస్థను మరోసారి డిమాండ్ చేశారు . దీనిపై, వీలైనంత త్వరగా తగిన చర్య తీసుకుంటామని హామీ ఇవ్వబడింది. సిఎంపిఎఫ్ ప్రాంతీయ కార్యాలయాలలో పనిని క్రమబద్ధీకరించడానికి, బిఎంఎస్ సంస్థ ప్రాంతీయ కమిషనర్ యొక్క ప్రతినిధి అధికారాన్ని పెంచాలని సూచించింది, తద్వారా ప్రాంతీయ కమిషనర్ స్వయంగా జెం పోర్టల్ ద్వారా అవసరానికి అనుగుణంగా “డేటా ఎంట్రీ ఆపరేటర్, మల్టీ టాస్కింగ్ అసిస్టెంట్ మరియు హౌస్ కీపింగ్ స్టాఫ్” వంటి నియామకాలను ఎప్పటికప్పుడు చేయవచ్చు. దీనిపై కూడా సానుకూల చర్యకు హామీ ఇవ్వబడింది. 1,అక్టోబర్ ,2020 నుంఛి 30,జూన్ ,2021 మధ్య పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ గణనలో డియర్ నెస్ అలవెన్స్ (డి ఏ ) ఫ్రీజింగ్ సమస్యను తిరిగి పరిశీలించి పరిష్కరించాలని బిఎంఎస్ సంస్థ ఈ సందర్భంగా డిమాండ్ చేసింది. సిఎంపిఎఫ్ సంస్థలకు చెందిన అన్ని స్థిరాస్తుల వినియోగాన్ని నిర్ధారించాలని బిఎంఎస్ డిమాండ్ చేసింది. సవరించిన పెన్షన్ కేసులను త్వరలో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 1971 కుటుంబ పెన్షన్ సభ్యులకు కూడా ఒక వెయ్యి రూపాయల కనీస పెన్షన్ ను ఇవ్వాలని బిఎంఎస్ సంస్థ డిమాండ్ చేయాగా , దీనిపై సమావేశ అధ్యక్షుడు స్పందించి ఈ విషయాన్ని దర్యాప్తు చేసి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## గ్రామ అభివృద్ధికి శ్రీ కారం: సమస్యను పరిష్కరించిన సర్పంచ్ జబరి రవీందర్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో గుండి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన జబరి రవీందర్ గ్రామ అభివృద్ధి పనుల్లో చురుకుగా పాల్గొంటున్నారు. బాధ్యతలు స్వీకరించిన తక్కువ సమయంలోనే ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కార చర్యలు చేపడుతున్నారని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. గ్రామ ముఖద్వారం వద్ద డ్రైనేజీ మురికి నీరు రోడ్డు మీదుగా పారడం వల్ల రహదారి బురదమయంగా మారి దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన సర్పంచ్ జబరి రవీందర్ వెంటనే చర్యలు చేపట్టారు. డ్రైనేజీ వద్ద గుంతను తోడించి, మురికి నీరు సరిగా డైవర్షన్ అయ్యేలా పైపును అమర్చి, పై నుండి ఇసుకతో చదును చేయించారు. దీంతో రోడ్డు పై మురికి నీటి ప్రవాహం నిలిచిపోయి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని గ్రామస్తులు తెలిపారు. తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ జబరి రవీందర్ పనితీరుపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## మంచిర్యాల కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స



**మంచిర్యాల, 25,డిసెంబర్, (ప్రజాజ్యోతి):**మంచిర్యాల లోని కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ లో అరుదైన శాస్త్ర చికిత్సను జరిపారు . వివరాల ప్రకారం పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని పట్టణానికి చెందిన అభిరామ్ అనే 10 సంవత్సరాల బాలుడిని తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతున్న ఆ బాలుడి తల్లిదండ్రులు మంచిర్యాల కేంద్రం లోని " కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్" కు చెందినా డాక్టర్ నవీన్ అడెపు ని సంప్రదించారు . డాక్టర్ నవీన్ ఆ బాలుడికి వైద్య పరీక్షలను నిర్వహించి కొలనో స్కోపీ ద్వారా బాబు రెక్టల్లో ఉన్న ఒక కణితిని గుర్తించారు . ఆ కణితిని హాట్ స్నేర్ పరికరం ద్వారా అత్యంత చాకచక్యంగా, విజయవంతంగా ఎటువంటి కుట్లు, కోతలు లేకుండా అరుదైన శస్త్ర చికిత్స ద్వారా తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ గురువారం మాట్లాడుతూ, చిన్న పిల్లల్లో ఇటువంటి కణితులు రావడం చాలా అరుదైనవని, ఇటువంటి కణితులు తొలగించకపోతే భవిష్యత్తులో ఇబ్బందులకు గురిచేస్తాయని, అందుకే వీటిని తొలగించామని తెలిపారు . కేవలం హైదరాబాదు కార్పొరేట్ హాస్పిటల్లో మాత్రమే చేయగల ఇటువంటి అరుదైన చికిత్సను మన మంచిర్యాల లోని మన కాకతీయ గ్యాస్ట్రో అండ్ లివర్ హాస్పిటల్ అందుబాటులో ఉందని, ఈ సదుపాయాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు . ఈ సందర్భంగా బాబు తల్లిదండ్రులు డాక్టర్ నవీన్ కు కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలిపారు .

## వినియోగదారుల హక్కుల చట్టంపై సమైక్య విశాఖపట్నం జిల్లాతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో

**విస్తృతస్థాయిలో ప్రజల్లో చైతన్య అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న**

**సోషల్ యాక్టివిస్ట్ బొడ్డేడ జగ్గ అప్పారావు (జగన్)ను అధికా రులతో కలిసి అభినందించిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్**

అనకాపల్లి జిల్లా మునగపాక మండలం తోటాడ పంచాయతీ పరిధిలోని గవర్ల అనకాపల్లి గ్రామానికి చెందిన వినియోగ దారుల ఉద్యమకర్త సోషల్ యాక్టివిస్ట్ అనకాపల్లి పెద్ద హై స్కూల్ పూర్వ విద్యార్థి బొడ్డేడ జగ్గ అప్పారావు (జగన్)ను అధికారులతో కలిసి అభినందిం చిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ బొడ్డేడ జగ్గ అప్పారావు (జగన్) ఒక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం జాతీయ వినియోగదారు ల హక్కుల దినోత్సవాన్ని పురస్క రించుకొని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్,జిల్లా అధికారులతో కలసి అభినందించారని తెలిపారు. పెద్ద హైస్కూల్లో విద్యాభ్యాసించిన బొడ్డేడ జగ్గా అప్పారావు వినియో గదారుల హక్కుల చట్టంపై సమైక్య విశాఖపట్నం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాలలో విస్తృతస్థాయిలో ప్రజలలో విశేష అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయ డం ద్వారా ప్రజా అభ్యుదయ కార్యక్రమాలను నిర్వహించడం ఫలితంగా తాను విద్యాభ్యాసించి న పెద్ద హైస్కూల్లోనే జిల్లా కలెక్టర్ జిల్లా అధికారుల ద్వారా అభినం దనాలు అందుకోవడం హర్షించ దగ్గ విషయమని అన్నారు. తన సేవా కార్యక్రమాల ద్వారా అత్యద్భుతంగా తెలుగు రాష్ట్రా లలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద, జిల్లా కోర్టు కార్యాలయాల వద్ద పలు శాఖల జిల్లా కార్యాల యాల వద్ద,మండల కార్యాల యాల వద్ద, గ్రామ పంచాయితీ కార్యాలయాల వద్ద, అన్ని పార్టీల రాష్ట్ర, జిల్లా స్థాయి సమావేశాల లో, మంత్రులు, ముఖ్యమంత్రుల సమావేశాలలో, ప్రభుత్వ కార్య క్రమాలు నిర్వహించే అధికారుల రాష్ట్ర, జిల్లా స్థాయి సమావేశాల లోనూ వినియోగదారుల హక్కుల చట్టం,సమాచార హక్కు చట్టంల పై అవగాహన,చైతన్యం కల్పించ దంలో కరపత్రాలు పంపిణీ చేయడం, ప్రజలకు వివరించడం, చట్టాలపై పాదయాత్ర చేయడం ఇలా తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అనేక పట్టణాలలో,నగరాలలో, గ్రామాలలో ఈ కార్యక్రమాలను 1998 సంవత్సరం నుండి వినియోగదారుల చట్టం, 2005 సంవత్సరం నుండి సమాచార హక్కు చట్టంలపై నిస్వార్థంగా కార్యదక్షతతో నిర్విరామ కృషి చేయడం జరిగింది. ప్రపంచంలో ప్రజలకు గ్రంథాలయాల వల్ల ఉపయోగం, గ్రంథాలయాలతో ప్రజలకు మేలు జరుగుతున్న ఉత్తమ స్థితిని,గ్రంథాలయాల ప్రాముఖ్యతను, విశిష్టతను వివ రిస్తూ ప్రజలకు తెలియ పరచడం, ప్రచారం చేయడం,ఉచితంగా చెస్ శిక్షణ తరగతులు నిర్వహించడం ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడం ఇలా అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వ హించడంతో అనేక ప్రజా ప్రయో జన కార్యక్రమాలకు ప్రతికగా జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక అవార్డులు అందుకున్నా నని అందులో భాగంగానే జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అభినందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉపాధ్యా యులు,విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు,తదితరులు పాల్గొన్నారు.





## ఇందిరమ్మ ఇంటి స్థలాలకు ముగ్గు పోసి మార్కౌట్ చేసిన హౌసింగ్ ఏఈ షాజీ ఉద్దీన్

**నడిసెంబర్ 25, సిర్పూర్(టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని చీలపల్లి,పూసిగూడ మేడిపల్లి రావన్ పల్లి గ్రామాలలో సర్పంచ్ మానేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటి స్థలాలకు ముగ్గు పోసి మార్కౌట్ చేయడానికి సర్పంచ్ మానేపల్లి శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి తో వెళ్లిన హౌసింగ్ ఏఈ షాజీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిరుపేద లకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి స్థలాలను ముగ్గు పోసి మార్కెట్ చేసిన గ్రామాలను ఎంపీడీఓ,పి. సత్యనారాయణ పరిశీలించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి పి సత్యనారాయణ మాట్లాడుతూ.. ముగ్గు పోసి మార్కౌట్ చేసిన ఇంటి స్థలాల్లో త్వరగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమములో ఎంపీడీఓ, పి.సత్యనారాయణ, హౌసింగ్ ఏఈ షాజీ ఉద్దీన్, గ్రామపంచా యతీ సెక్రటరీ, గ్రామ సర్పంచ్ మానేపల్లి శ్రీనివాస్,గ్రామ పటేళ్లు కోడప ముత్తు,కొడప పగ్గు,సిడం లేతు,మొగిలి శివ ప్రసాద్,ఉప సర్పంచ్ జెల్ల నగేష్,వార్డు సభ్యు డు సాయి కృష్ణ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు బోధనలు ఆచరణీయం:మండల అధ్యక్షులు నారాయణ

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి :** వాంకిడి మండల కేంద్రం క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమనికీ కాంగ్రెస్ పార్టీ వాంకిడి మండల అధ్యక్షులు గుర్నూలే నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని అనంతరం నూతన సర్పంచ్ ఉప సర్పంచ్ లతో కలసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు జన్మ సందేశాన్ని స్మరిస్తూ శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం సమాజంలో విస్తరించాలని, ప్రభువు యొక్క ఆశీస్సులు అందరిపైనా సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు. క్రిస్మస్ పండుగ త్యాగం, సేవ, మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. మతాల మధ్య ఐక్యతను పెంపొందించే పండుగగా క్రిస్మస్ ప్రత్యేకతను చాటుతుందని అన్నారు. ప్రతి పౌరుడు ప్రేమ, సహనం, పరస్పర గౌరవంతో జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్పంచ్ సోను ఉప సర్పంచ్ దీపక్ జంబూల్ ధరి సర్పంచ్ పవన్ ఉప సర్పంచ్ గుర్నూలే విట్టల్ వార్డు సభ్యులు క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ఆనందోత్సాహాలతో క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. తదితరులు పాల్గొన్నారు.

